




'జగనన్నకు చెబుదాం' అర్జీలపై ప్రత్యేక దృష్టి

నెల్లూరు : 'జగనన్నకు చెబుదాం' అర్జీలపై ప్రత్యేక దష్టి సారించి, అర్జీదారులు సంతప్తి చెందేలా పరిష్కార మార్గం చూపించాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాలు నుంచి జగనన్నకు చెబుదాం, ఓడిఎఫ్ లక్ష్యాల సాధన, స్వమిత్వ పురోగతిపై ఎంపిడిఒ ఈఓపిఆర్డీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం..కార్యక్రమంలో ప్రజల అందిస్తున్న అర్జీలపై



క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్జీదారుడితో స్వయంగా మాట్లాడి సంతప్తికరంగా పరిష్కరించాలన్నారు. తొలుత జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అర్జీల్లో మూడు, ఏడు రోజుల్లో పరిష్కరించాల్సిన అర్జీలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, డిప్యూటీ కలెక్టర్ మహేష్, ట్రైనీ డిపిఓ సౌజన్య ఉన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ -రెండో రోజు కొనసాగిన నిరసనలు

ప్రజాశక్తి-నెల్లూరు


విద్యుత్ సంస్కరణలతో పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ విమర్శించారు. మంగళవారం ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ వెంకటేశ్వరపురం జనార్దన్ రెడ్డి కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మూలం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యుత్ బిల్లులపై ట్రూఅప్ ఛార్జీలు, సర్‌ఛార్జీలు, ఫిక్సెడ్ ఛార్జీస్, కస్టమర్ ఛార్జీల పేరుతో వినియోగదారులపై అదనపు భారాలు మోపడం సరికాదన్నారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ఏప్రిల్ 2014 నుంచి మార్చి 2019 మధ్య వినియోగించుకున్న యూనిట్ల విషయంలో యూనిట్‌కు 7 పైసలు చొప్పున మొత్తంగా ఆగస్టు 2022 నుంచి జనవరి 2024 వరకూ 18 వాయిదాల్లో వసూలు చేయాలని ఏపి ఎలక్ట్రిసిటీ కమిషన్ ఇచ్చిన ఆదేశాలను వెంటనే వెనక్కు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలపై మోపిన అదనపు భారాలను విరమించుకోవాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి. నాగేశ్వరరావు నగర కమిటీ సభ్యులు మూలం. ప్రసాద్, కె.పద్మ ,పి వేణు, శాఖ కార్య దర్శులు నక్క వెంకటేశ్వర్లు, షేక్. జాఫర్, మల్లేశ్వరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

అదనపు ఛార్జీలతో నిలువు దోపిడీ

కేంద్ర ప్రభుత్వ ఒ త్తిళ్లకు తలొగ్గి విద్యుత్ సంస్కరణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా విద్యుత్ ఛార్జీలను పెంచి నిలువుదోపిడికి పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు విమర్శించారు. మంగళవారం పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలని కిసాన్ నగర్ సెంటర్ నుంచి ఈస్ట్ పేస్ 1 సబ్ స్టేషన్ వరకు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వినియోగదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులపై రకరకాల పేర్లతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తుందన్నారు. 2014 నుంచి 2019 వరకు వినియోగదారుల వాడిన కరెంటుకు ఇప్పుడు వినియోగదారుల నుండి వసూలు చేయడం తక్షణం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తయారీ సంస్థలకు నష్టం వచ్చిందని వినియోగదారులను ఇప్పుడు ట్రూ ఆఫ్ చార్జీ, సర్దుబాటు చార్జీలు, ఇందనపు సర్దుబాటు చార్జీలు, సర్ ఛార్జ్ లు, ఇలా రకరకాల అదనపు చార్జీల పేరుతో వసూలు చేయడం సరికాదన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగించే చర్యను ఆపాలని స్మార్ట్ మీటర్లు బిగించడం నిలిపివేసి పూర్తిగా రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మస్తాన్ బి ,నగర కమిటీ సభ్యులు నరసింహ, చంగయ్య,చిరంజీవి ,ఏమేలు సభ్యులు రాంబాబు ,గిరి నాగయ్య, రవి, తిరుపాలు సుధాకర్ ,అంకయ్య, చెంచులు తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు

మహిళల ఆర్థిక స్వావలంబనకు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అర్హత వున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించేలా కషిచేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఏరియా కో ఆర్డినేటర్స్‌ను, ఎపిఎమ్‌లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ నుంచి ఆయన జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా గ్రామీణ మహిళల అభ్యున్నతికి అమలు చేస్తున్న కార్యక్రమాల అమలుతీరుపై సంబంధిత ఏరియా కో ఆర్డినేటర్స్, ఎపిఎమ్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారిగా సమీక్షించారు. తొలుత జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా అమలు జరుగుచున్న స్వయం సహాయక సంఘాల పనితీరు, బ్యాంకు లింకేజి, జగనన్న తోడు, వైఎస్ఆర్ బీమా, వైఎస్ఆర్ చేయూత, స్త్రీ నిధి, జగనన్న పాల వెల్లువ, జగనన్న జీవక్రాంతి, ఉన్న హౌసింగ్ లబ్దిదారులకు రుణాల మంజూరు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ క్రింద సంఘాల నిర్వహణ తదితర కార్యక్రమాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ పిడి సాంబశివా రెడ్డి సవివరంగా వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక స్వావలంబనకు జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తున్నదని, క్షేత్ర స్థాయిలో అర్హత వున్న ప్రతి మహిళ సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించేలా కషిచేయాలని ఏరియా కో ఆర్డినేటర్స్, ఎపిఎమ్ లను ఆదేశించారు.. అధికారులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

నెల్లిపాక - విజయవాడ

సిపిఎం పాదయాత్రను జయప్రదం చేద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు

పోలవరం ప్రాజెక్టు నిర్వాశితులందరికీ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లిపాక నుంచి విజయవాడ వరకు సిపిఎం నిర్వహిస్తున్న మహా పాదయాత్రలో స్వచ్ఛందంగా ప్రజలు, రాజకీయ పార్టీలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ కోరారు. మంగళవారం బాలాజీనగర్ ప్రాంతంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో మహాపాదయాత్రకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుమారు 400 కి.మీ సాగే ఈ మహాపాదయాత్రలో ప్రజలు విరివిగా పాల్గొని సిపిఎం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అనుసరించి నిర్వాసితులందరికీ నష్టపరిహారం అందజేయడంతోపాటు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు చేస్తుందని, వాటిని అమలు చేయడంలో ఎటువంటి ఉత్సాహం చూపడం లేదన్నారు. గోదావరి నదికి వరదలు సంభవించిన ప్రతి సారీ ఆ ప్రాంత వాసులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గత ఏడాది వరదలు సంభవించిన సమయంలో బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, సిపిఎం రాష్ట్ర వ్యాప్తంగా విరాళాలు సేకరించి బాధితులకు సహాయం చేసిందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పాదయాత్ర ఈ నెల 20వ తేది నుంచి జూలై 4వ తేదీ వరకు అంటే 15 రోజులు నిర్వహించి ముగింపు సందర్భంగా విజయవాడలో భారీ స్థాయిలో బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. ఈ బహిరంగ సభలో తాము సేకరించిన విరాళాలను బాధితులకు అందజేస్తామన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా రూపొందించుకున్న చట్టాన్ని అనుసరించి నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం మాటతప్పిందన్నారు. వాటిని సాధించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిర్వాశితుల సమస్యల ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహాపాదయాత్రలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య, ఐద్వా సంఘం నాయకురాలు షేక్ మస్తాన్‌బీ, సిపిఎం నాయకులు పి. సూర్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు ఎం.వి.రమణ, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని బసిరెడ్డిపాలెం ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, మండల యుటిఎఫ్ కార్యదర్శి బత్తల నాగేశ్వరరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. యుటిఎఫ్ మండల శాఖ ద్వారా ఆయన కుటుంబ సభ్యులకి సంఘీభావ నిధి నిండా రూ1,50,000 మండల శాఖ ద్వారా అందజేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో సాలి సూర్యనారాయణ అధ్యక్షతన సంతాప సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జె కేశవరాజు, కిలారి వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ అధికారులు ఎంవివి ప్రసాదు ,గోవర్ధన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రామ్మోహన్ బసిరెడ్డి పాలెం ప్రధానోపాధ్యాయుడు కే వెంకటేశ్వర్లు స్థానిక ఉపాధ్యాయులు రమేష్ ,బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో ఉపయోగం

తోటపల్లిగూడూరు :సాగు చేపట్టే ముందు భూసార పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యవసాయ ఖర్చులు తగ్గించు కోవచ్చని వ్యవసాయ సహాయ సంచాలకులు ఎ. రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఈదూరు రైతు భరోసా కేంద్రంలో యాప్ ద్వారా మట్టి నమూనా సేకరణ, భూమి ఆరోగ్యం తదితర అంశాలపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం జరిగింది. వ్యవసాయాధికారి వి.వి. శిరీష రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏడిఎ రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఇంకా ఎంఎఒ శిరీష రాణి మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షలు ఎంతో ఉపయెగమన్నారు. పిఎం కిసాన్, ఈకెవైసి, కౌలు రైతు కార్డుల గురించి శిరీష రాణి వివరించారు. దీనికి ముందు రైతు టంగుటూరు పద్మనాభ రెడ్డి యాప్ ద్వారా మట్టి నమూనాను సేకరించారు. ఎఇఒ డి ప్రసూనా, విఎఎ ఎస్.డి. షర్మిల పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి :ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు చేపట్టిన 'ఇంటింటికి మీ ఇంటూరి' కార్యక్రమం 7వ రోజుకు చేరుకుంది. మంగళవారం గుడ్లూరులోని ఎస్సీ కాలనీలో వరుసగా రెండవ రోజు కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లిన నాగేశ్వరరావు, స్థానికుల సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో పంచాయతీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతులు ఏర్పాటయ్యాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో పంచాయతీల్లో పైసా కూడా లేకుండా నిధులు లాగేసు కోవడంతో, సర్పంచులు అలంకారప్రాయంగా మారారని విమర్శించారు. పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు.



రాబోయే ఎన్నికల్లో కందుకూరులో టిడిపి అఖండ విజయం సాధించేలా ఆశీర్వదించాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. మినీ మ్యానిఫెస్టోలోని అంశాలను స్థానికులకు వివరించారు. మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు పువ్వాడి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ గద్దె సుందర్రావు, బెల్లం వెంకయ్య, ఏసురత్నం, కోటయ్య, సింగయ్య, గ్రామ నాయకులు రావూరి వేణుగోపాల్, పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవయ్య, మాలకొండయ్య, దామా వెంకటేశ్వర్లు, మన్నం సుబ్బారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు చెన్నారెడ్డి మహేష్, మండల మహిళా అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ ఉన్నారు.

ఎంఇఒగా మల్లికార్జున

వలేటివారిపాలెం : మండల రెండో విద్యాశాఖాధికారిగా ఎ మల్లికార్జున నియమితులయ్యారు. ఈ పాటికే ఉన్న ఎంఇఒ రవికుమార్, మల్లికార్జునను మంగళవారం ఎస్‌టియు నాయకులు ఎమ్మార్సీ కార్యాలయంలో సత్కరించారు. ఎస్‌టియు మండల అధ్యక్షులు పి జాన్సన్, రాష్ట్ర కార్యదర్శి వై అశోక్‌బాబు, సభ్యులు పెరుగు శంకరయ్య, కొచ్చర్ల రవి, ఎం గోపాల్‌రెడ్డి ఉన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

వివిధ రెవెన్యూ సమస్యలపై గ్రామ సభలో వచ్చే ప్రతి ధరఖాస్తును రిజిస్టర్ చేసి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎస్.ఆర్. శంకరణ్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ హరి నారా యణన్ వీడియో కన్ఫెరెన్స్ ద్వారా రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లతో సమావేశమై జిల్లాలో జరుగుచున్న రీసర్వే అమలు తీరు, పురోగతి, మ్యుటేషన్, స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీల పరిష్కార పురోగతి, చుక్కల భూములు, అసైన్మెంట్ భూముల ప్రతిపాదనలు తదితర రెవెన్యూ అంశాలపై మండలాల వారిగా సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు ఇచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ రెవెన్యూ సమస్యలపై గ్రామ



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

సభలో వచ్చే ప్రతి ధరఖాస్తును రిజిస్టర్ చేసి సత్వరం పరిశీలించి నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించి ప్రజలకు సత్వరం న్యాయం జరిగేలా రెవెన్యూ అధికారులు దష్టి సారించాలన్నారు. జిల్లాలో చేపడుతున్న రీ సర్వే ప్రక్రియ మొదలైనప్పటి నుండి భూ హక్కు పత్రం ఇచ్చేవరకు ప్రతి స్టేజీలో ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తూ పకడ్బందీగా, శాస్త్రీయంగా, ప్రణాళికాబద్ధంగా, పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్ధేశించిన గడువులోపు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న రీసర్వే ఎంతో ఉపయోగకరమని, భూమి మీద ఉన్న వాస్తవాలకు అద్దం పట్టేలా రీ సర్వేలో భూ రికార్డులను తీర్చిదిద్దాలన్నారు. రెవెన్యూ సేవలు ప్రజలకు త్వరితగతిన అందేలా కషి చేయాలని, పెండింగ్లో వున్న చుక్కల భూముల, అసైన్మెంట్ భూముల ప్రతిపాదనలను త్వరగా పంపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దష్టి సారించి ఆ సమస్యల పరిష్కారినికి కషి చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి హనుమాన్ ప్రసాద్, ఏఓ షఫీ మాలిక్, కలెక్టరేట్ సిబ్బంది, ఆర్.డి.ఓ కార్యాలయాల నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, కావలి, ఆత్మకూరు, నెల్లూరు ఆర్.డి.ఓ లు శీనా నాయక్, కరుణా కుమారి ఉన్నారు.

టిడిపి అధికారంలోకి రాగేనే

విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తాం..!

'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

ప్రజాశక్తి -రాపూరు :టిడిపి అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు రాపూరు శివారులో క్యాంప్ సైట్ నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాపూరులో మహిళలు, యువకులు, వద్దులు లోకేష్‌కు తమ సమస్యలు చెప్పుకునేందుకు రోడ్డుపైకి భారీగా వచ్చారు. విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచారని, నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోయాయని, గ్యాస్ ధరలు పెంచారని లోకేష్ వద్ద ఆవేదన చెందారు. దీనిపై స్పందించిన లోకేష్ తాము అధికారంలోకి రాగానే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. అనంతరం రాపూరు ఎస్‌టి కాలనీ వాసులతో సమావేశమయ్యారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. తర్వాత రాపూరు జంక్షన్‌లో ప్రజనుద్దేశించి మాట్లాడారు. మద్దిలమడుగు జంక్షన్‌లో స్థానికులతో సమావేశమయ్యారు. సిద్ధవరంలో స్థానికులతో సమావేశమయ్యారు. రాత్రి 7.10 గంటలకు పాదయాత్ర మాదావాయపాలెంలో చేరుకుంది. అక్కడ స్థానికులతో మాట్లాడారు. తర్వాత 7. 40 గంటలకు వెలికల్లు చేరుకుంది. అక్కడ వెలికల్లు దళితవాడలో రైతులతో సమావేశమయ్యారు. తర్వాత 8.10 గంటలకు మర్లగుంటలో స్థానికులతో మాట్లాడారు. 8.30 గంటలకు డక్కిలి రాజన్న ఫ్యామిలీ డాబా వద్ద తటస్థ ప్రముఖులతో భేటీ అయ్యారు. తర్వాత పాదయాత్ర డక్కిలికి వెళ్లింది. డక్కిలి శివారులో రాత్రికి బస చేయనున్నారు. డక్కిలి చేరుకున్న సందర్భంగా లోకేష్ పాదయాత్ర 1700 కి.మీ. పూర్తయింది. ఈ సందర్భంగా అక్కడ శిలాఫలకం ఆవిష్కరించారు. వైసిపి ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి, ఆయన కుమార్తె కొండ్రెడ్డి కైవల్యారెడ్డి ఆనం., ఆనం కుటుంబ సభ్యులు, వెంకటగిరి నియోజకవర్గ టిడిపి నేతలు ఉన్నారు.

పాదయాత్రను జయప్రదం చేద్దాం..

నెల్లూరు :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను సిటీ నియోజకవర్గంలో విజయవంతం చేయాలని టిడిపి నగర ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో 1,2,3,4 క్లస్టర్‌ల ఇన్‌ఛార్జి టిడిపి కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వచ్చే నెలలో నగర నియోజకవర్గంలోకి ప్రవేశిస్తుందన్నారు. యువనేత నారా లోకేష్ కు ఘన స్వాగతం పలకాలని, రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో పాదయాత్ర అద్భుతంగా జరిగేలా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. నగర అధ్యక్షుడు మామిడాల మధు, కువ్వారపు బాలాజీ, పొత్తూరి శైలజ, ఇక్బాల్, డివిజన్ అధ్యక్షులు, వార్డ్ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం చేస్తున్న నారా లోకేష్

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు జనార్ధన్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఎల్ఎఫ్ఎల్ రామలక్ష్మమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ కోట వెంకటేశ్వర్లు, విజయలక్ష్మిల కుమార్తె గీతిక సహస్ర పుట్టినరోజును పాఠశాలలోని పేద విద్యార్థుల మధ్య జరుపుకున్నారు. వారికి నోటు పుస్తకాలు, పలకలు, పెన్నులు, జామెంట్రీ బాక్సులను ఎంఇఒలు వెంకటేశ్వర నాయక్, సుబ్బారెడ్డి చేతుల మీదగా అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు జి రామలక్ష్మమ్మ మాట్లాడుతూ గుర్రం అల్లూరయ్య, చక్కా వెంకట కేశవరావుని అడిగిన వెంటనే వాసవి క్లబ్స్ ద్వారా పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారన్నారు. వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎంఇఒ వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సేవ చేయటం నిజమైన సేవ అన్నారు. వాసవి క్లబ్ సేవలు అభినందనీయమన్నారు. ఎంఇఒ సుబ్బారెడ్డి వాసవి క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఎంఈఓ లను, దాత కోట వెంకటేశ్వర్లు దంపతులను, గుర్రం అల్లూరయ్యను పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. డిస్ట్రిక్ట్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీం ఇంచార్జ్ చీరెళ్ల సోమశేఖర్, వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కోట నరసింహం, మాజీ అధ్యక్షులు గుర్రం అల్లూరయ్య, రీజన్ చైర్మన్ గుర్రం మంజుల, కోశాధికారి చిన్ని శివ, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు కే నటరాజకుమారి, ప్రధాన కార్యదర్శి నారాయణ సుకన్య, కోశాధికారి పేరు లలిత, పాఠశాల ఉపాధ్యాయిని లు టి శాంత కుమారి, బి పద్మజ, గుర్రం రాధిక, సిఆర్పీలు రమణారెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మెట్ల మార్గంలో స్తంభాలు పరిశీలన

వలేటివారిపాలెం : మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి ఆల యానికి వెళ్లేందుకు భక్తులు నడిచి వెళ్లే మెట్ల మార్గంలో ఉన్న విద్యుత్ స్తంభాలను మండల విద్యుత్ శాఖ ఎఇ మధుబాబు మంగళవారం పరిశీలించారు. మెట్ల మార్గాన్ని ఆధు నీకరిస్తున్నారు. దేవాదాయ శాఖ ఎఇ మురళితో పాటు మధుబాబు కలిసి పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్తవి ఏర్పాటు చేసేందుకు, ఎలా వేయాలనే విషయమై పరిశీలించారు.

శివరాం జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కందుకూరు : టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం పుట్టినరోజు వేడుకలను కందుకూరులోని వారి స్వగహంలో మంగళవారం నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో శివరాం కేక్ కట్ చేశారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వచ్చిన తెలుగు తమ్ముళ్ళు, అభిమానులు శివరాం కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సత్కరిస్తూ బొకేలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు హాజరై శివరాంకు శుభాకాంక్షలు తెలిపారు. శివరాం మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.



తెలుగు మహిళల శుభాకాంక్షలు

మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం పుట్టినరోజు సందర్భంగా మంగళ వారం దివి శివరాం, సౌభాగ్య దంపతుల చిత్రపటాన్ని బహుకరించి దివి శివరాంకు కందుకూరు నియోజకవర్గ టిడిపి మహిళా కమిటీ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలకు భరోసా కల్పించి ఎందరో నాయకులను తయారుచేసి కందుకూరు నియోజకవర్గం అభివద్ధికి కషిచేసిన మహానాయకుడు దివి శివరాం గారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

గురుకుల పాఠశాల ఎదుట

బందెలదొడ్డి నిర్మాణం సరికాదు

ప్రజాశక్త - కందుకూరు : ఉలవపాడు మండలం, కరేడులో నిర్మాణంలో ఉన్న ఎస్‌టి బాలికల గురుకుల పాఠశాల వద్ద బందెల దొడ్డి నిర్మాణ పనులను ఆపాలని యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం యానాదుల సంక్షేమ సంఘం బందం ఆ ప్రాంతంలో పర్యటించింది. గురుకుల పాఠశాల వద్ద బందెలదొడ్డి నిర్మిస్తే విద్యార్థులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న బందెలదొడ్డి నిర్మాణ పనులను ఆపకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించరించారు. రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా చైర్మన్ రాపూరు కష్ణయ్య, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ పుత్తూరు శ్రీనివాసరావు, చేవూరు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.




చిన్నారులకు వైద్య పరీక్షలు

గుడ్లూరు : మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న సున్నా నుంచి ఐదేళ్ల లోపు చిన్నారులలో బరువు తక్కువగా ఉన్న 110 మందిని ఎంపిక చేసి ప్రత్యేక వైద్యాధికారులు పరీక్షలు నిర్వహించారు. స్థానిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు అధ్యక్షతన ప్రత్యేక పరీక్షలు మంగళవారం నిర్వహించారు. ఉలవపాడు సిహెచ్‌సి వైద్యాధికారి ఎం.వి సతీష్ బాబు, 110 మంది బరువు తక్కువ పిల్లలను పరీక్షించి వారికి అవసరమైన పోషకాహారం అందజేసేందుకు సిఫారసు చేశారు. నలుగురు పిల్లలను జిల్లా కేంద్రంలోని ప్రత్యేక వైద్యశాలకు తరలించినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఉలవపాడు సిడిపిఓ విజయకుమారి, భాస్కరరావు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

వలేటివారిపాలెం : మండలంలోని కూనిపాలెంలో టిడిపి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. మంగళవారంతో ముగిశా యి. ఫైనల్ మ్యాచ్ లింగసముద్రం, కూని పాలెం జట్ల మధ్య జరగ్గా, లింగస ముద్రం జట్టు విజేతగా నిలిచింది. కూనిపాలెం జట్టు రన్నర్స్‌గా నిలిచినట్లు నిర్వాహకులు, కందుకూరు నియోజకవర్గ తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర తెలిపారు. మొదటి బహుమతి రూ. 20,116 వివిపాలెం మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు గట్టమనేని చెంచునాయుడు, రెండో బహుమతి కూనిపాలెం టిడిపి అధ్యక్షులు దామా కోటేశ్వరరావు రూ. 15,166, మూడో బహుమతికి పోలినేనిపాలెం జట్టు ఎంపికైంది. రూ. 10,116 నేతి నరసింహం అందజేశారు. గ్రామసర్పంచ్ నవులూరి రాజారమేష్, మండల తెలుగు రైతు అధ్యక్షులు తాటికొండ రమణయ్య, మితుకుల చిరంజీవి ఉన్నారు.



3న వర్మీ కంపోస్టు తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీపై జూలై 3న రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో వర్మీ కంపోస్టు తయారీకి అనువయిన వానపాములు, పదార్థాలు, కంపోస్ట్ షెడ్లు, బెడ్లు, ఎలా ఏర్పాటు చేయాలో విధానాలను గూర్చి వివరిస్తారన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఖాదర్‌పూర్‌లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఇన్‌ఛార్జి ఎంపిడీవో మస్తాన్ ఖాన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు కొలతల ప్రకారం పనిచేస్తే రోజువారీ వేతనం రూ.272 వస్తుందని, కనుక ప్రతిఒక్కరూ కొలతల ప్రకారం పనిచేయాలన్నారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా ఉదయం 6 నుంచి 11 గంటల లోపు పనులను పూర్తి చేసుకోవాలని ఆయన ఉపాధి కూలీలకు సూచించారు.

జగనన్న లేఅవుట్‌లో ఎంఎల్‌ఎ పరిశీలన

ప్రజాశక్తి-కావలి : కావలి ముసునూరు జగనన్న లేఅవుట్‌లో మంగళవారం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం నిర్మించని విధంగా సుందరంగా అద్భుతమైన పేదవాడికి ఇళ్లను నిర్మిస్తున్నామన్నారు. త్వరలో జగనన్న చేతుల మీదుగా లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు చేపిస్తామన్నారు. పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కందుర్తి కామయ్య, పేరం వెంకటేశ్వర్లు, వరుసు మాల్యాద్రి, చేవూరి కిరణ్, తదితరులున్నారు.

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం డిపిఐసియమ్మ్యూ మంగళవారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బుజ్జి ఎత్తు చర్చించారు. బిసి విద్యార్థిని హాస్టల్‌లో చేరే విధంగా చూడాలన్నారు. హాస్టల్ విద్యార్థులకు ఒక విద్యార్థికి 1250 ప్రభుత్వం చెల్లిస్తుందని హాస్టల్ మెనూ ప్రకారం భోజనం పెట్టవచ్చన్నారు. ఆ స్కూల్ విద్యార్థులతో స్వయంగా చర్చించారు. విద్యార్థినులు హాస్టల్లో ఉండి చదువుకోవాలని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు ఉచిత భోజనం ఉచిత పుస్తకాలు నోట్‌బుక్ ప్రభుత్వం ఇస్తుందన్నారు. జిల్లాలో 3600 మంది బిసి హాస్టల్ విద్యార్థులు విద్యార్థిని ఉన్నారన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మల్లేశ్వరమ్మ, తదితరులు ఉన్నారు.

డాక్టర్ రవికుమార్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ రవి కుమార్ జన్మదినం సందర్భంగా మంగళవారం సంస్థ సేవాసంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లల మధ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు అన్నదానం చేసి, తుఫాన్ నగర్‌కు చెందిన దావులూరి.రమణమ్మ అనే వృద్ధ మహిళకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేశారు. జన్మదినం జరుపుకుంటున్న డాక్టర్ బెజవాడ రవికుమార్, గంధం ప్రసన్నాంజనేయులు, ఎమ్‌ఎవి ప్రసాద్ రావు, పలు స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షుడు షేక్ ఖాదర్‌బాషా, ప్రధానోపాధ్యాయులు నేలటూరి. శివప్రసాద్ రెడ్డి, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

ఎస్ఐ ఇంద్రసేనారెడ్డికి సన్మానం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎస్ఐ ఇంద్రసేనారెడ్డిని సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి ఘనంగా సత్కరించారు. అనంతరం పలువురు నాయకులు ఆయనను శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అవాంఛనీయ ఘటన జరగకుండా పోలీస్ సిబ్బందికి సహకరిస్తామన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గౌస్ మొహిద్దీన్, కల్లూరు కృష్ణ, మాజీ సర్పంచ్ ఒబుల్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, కృష్ణారెడ్డి, ఇత్తడి రమణయ్య, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత చదువులు

ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోని ఉన్నత చదువులతో ఎత్తైన శిఖరాలను చేరవచ్చని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అప్పసముద్రం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పదో తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి రెండు, మూడు బహుమతులను జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ చేవ్వ నాగత్నమ్మ అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సుభాని, మాజీ సర్పంచ్ నాయబ్ సుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి డిసిఎంఎస్ కృషి

ప్రజాశక్తి-కొడవలూరు : వ్యాపార అభివృద్ధితోపాటు రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని డిసిఎంఎస్ కృషి చేస్తోందని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో రాష్ట్రంలోని 13 జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్లతో వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన చలపతిరావు మాట్లాడుతూ జిల్లాలో డిసిఎంఎస్‌ను ఇప్పటికే ప్రగతిపథంలో నడిపిస్తున్నామని, రైతులకు మరిన్ని సేవలందిస్తూ డిసిఎంఎస్‌ను మరింతగా ముందుకు తీసుకుపోతామని తెలిపారు.

ఎంఇఒ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-కొడవలూరు : కొడవలూరు ఎంఇఒ-2గా నియ్మ్ అంకయ్య స్థానిక విద్యాశాఖాధికారి కార్యాలయంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన విడవలూరు మండలం అలగానిపాడు జెడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఆయనను ఎంఇఒ-1 జి.వసంతకుమారి, సిఆర్‌పి ఎం.దయాకర్, విద్యాశాఖ సిబ్బంది విజయమ్మ, మస్తానయ్యలు ఉన్నారు.

విద్యార్థినికి అభినందనలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ముసునూరు 14వ వార్డు వాసులు టిడిపి కుటుంబ సభ్యులు కమతం రమేష్ కుమార్తె కమతం పొట్టెమ్మ ఎపి మోడల్ స్కూల్, ఒట్టూరులో చదువుతూ ఇంటర్ సిఇసి గ్రూపులో 864 మార్కులు సాధించి కలెక్టర్ వద్ద రూ.50 వేల చెక్కును పొందింది. ఇందుకుగాను కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పొట్టెమ్మను అభినందించారు. ఇంకా ఉన్నత చదువుల్లో రాణించాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వీరితోపాటు కావలి పట్టణ, రూరల్ మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

ముద్రగడ వైఖరిపై సరికాదు

ప్రజాశక్తి-కావలి : మాజీ కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం ముసుగు తీసిన వైసిపి నాయకుడిగా, లేఖ ద్వారా తేటతెల్లం అవుతుందని జనసేన జిల్లా కార్యదర్శి నిమ్మల వెంకటసుబ్బయ్య విమర్శించారు. ఒక అసమర్థ ఉద్యమ నాయకుడిగా, ఘన కీర్తి సంపాదించిన విమర్శించారు. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆకాశంగా పవన్‌కళ్యాణ్‌ని తిట్టినప్పుడు, కాపు మహిళలను, కాపు నేతలను నిర్లక్ష్యంగా చావ కొట్టినప్పుడు నోరు మూగ పోయిందా.. అని ప్రశ్నించారు.

'అందరికీ ఆరోగ్యం'

ప్రజాశక్తి-కావలి : అందరికీ ఆరోగ్యం అదే నారాయణ ధ్యేయం అనే నినాదంతో నెల్లూరు జిల్లా కావలి మండలం రామచంద్రాపురంలోని ఎంపిపి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నారాయణ హాస్పిటల్, ది పూర్ పీపుల్ వెలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో మంగళవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో నారాయణ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, డాక్టర్ సాయి తేజ, డాక్టర్ అభిషేక్ పాల్గొని రోగులను పరీక్షించారు. శిబిరంలో ది పూర్ పీపుల్ వలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆక్కిరెడ్డి సుధాకర్, గోపిశెట్టి శ్రీనివాసులు నాయుడు, సర్వేపల్లి సుధాకర్, మొగిలి సుధాకర్, కావలి వెంకట్, హాస్పిటల్ పిఆర్‌ఒ హర్ష, మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'భవిష్యత్తుకు గ్యారెంటీ' ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో కావలి పట్టణ మద్దూరుపాడు 1వ వార్డులో టిడిపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా శ్రీరామాంజనేయస్వామి ఆలయంలో "భవిష్యత్తుకు గ్యారెంటీ" కరపత్రాలను స్వామివారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరుగుతూ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసు కుంటూ, కరపత్రాలు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో పాల్గొన్న టిడిపి నాయకులు రాష్ట్రంలో "సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి" నినాదాలు చేశారు.

గాయపడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఐనవోలు బస్టాప్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మంగళవారం మృతి చెందారు. వివరాల మేరకు.. బస్టాప్ వద్ద పనుల నిమిత్తం ఇద్దరబాయి వస్తుండగా వేరమరెడ్డి (70) ఆటోలు కొసం ఎదురుచూస్తూ కల్వర్టుపై కూర్చున్నారు. నిర్లక్ష్యంగా కారును వేగంగా నడుపుతూ ఢీకొట్టగా వ్యక్తికి ఎడమకాలు నుజ్జునుజ్జు అయ్యింది. వెంటనే మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించగా వైద్యులు అక్కడ నుండి తిరుపతికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-కావలి

కావలిలో దుశ్శాసన పర్వాన్ని తలపించేలా ఒక ఒంటరి మహిళపై పైశాచికంగా దాడి చేసి, వివస్త్రను చేసి రోడ్డు వెంట పరుగెత్తించి, కొట్టిన వైసిపి నాయకుడు దర్శిగుంట మహేంద్రని కఠినంగా శిక్షించాలని వామపక్షలు, కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం వైసిపి కీచకుల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలు కరకమిట్ల పార్వతిని వామపక్ష, కాంగ్రెస్ పార్టీల నాయకులు పరామర్శించి, అండగా ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఒంటరి మహిళపై అత్యంత అమానుషం గా దాడి చేసిన నిందితులపై కాల్‌మనీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా నిందితుడి ఇతర వడ్డీ వ్యాపారాలపై, స్థలాలు ఆక్రమించి,


బాధితురాలిని పరామర్శిస్తున్న నాయకులు

షాప్‌లకు అద్దెలకు ఇస్తున్న వాటిపై కూడా విచారణ జరపాలన్నారు. కావలి పట్టణంలో సుమారు 3,500 చిరు వ్యాపారుల నుండి అధిక మొత్తంలో వసూళ్లు చేసి మున్సిపాల్టికి మాత్రం నామమాత్రపు చెల్లిస్తున్నారని తెలిపారు. ఇలా అక్రమంగా, దౌర్జన్యంగా ప్రజల ముక్కు పిండి వసూళ్లు చేసిన డబ్బులు ముసునూరు గడీ(ఎంఎల్‌ఎ)కి పంపుతున్నారన్నారు. వైసిపి చోట నాయకుల చర్యలు పూర్వపు నిజాం కాలం నాటి రజాకార్ల దురాగతాలను గుర్తు కుతెస్తున్నాయన్నారు. సహజ వనరులను దోపిడీ చేసి వేల కోట్లు నిజాం దొర గడీకి తరలించిన చందంగా నేడు ముసునూరు గడీకి పంపుతున్నారని విమర్శించారు. సహజవనరుల దోపిడీ చేస్తున్న, అధికార పార్టీ ఎంఎల్‌ఎ నుండి, ఆ ఎంఎల్‌ఎ అండతో రెచ్చిపోయి ప్రజలపై వైసిపి చోటా నాయకులచేస్తున్న ఆగాయిత్యాల నుండి కావలిని రక్షించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కావలి ఇన్‌ఛార్జి చింతాల వెంకట్రావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కరవది భాస్కర్, సిపిఎం నాయకులు పి.పెంచలయ్య, సిపిఐ నాయకులు కె.నరసింహులు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి.మహేష్, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, తదితరులు బాధితురాలిని పరామర్శించిన వారిలో ఉన్నారు.

బాధితురాలికి ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి-కావలి



కావలి ఆనంద్ హాస్పిటల్‌లో ఇటీవల దాడికి గురై, చికిత్స పొందుతున్న మద్దూరుపాడుకు చెందిన మహిళ పార్వతిని కావలి ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ" మహిళలపై దాడులు చేస్తే ఏ పార్టీ వారైనా చూడము, తమ పార్టీ వారైనా సహించేది లేదని, వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ శాఖ వారు దర్యాప్తు చేస్తున్నారు. తగు చర్యలు చేపడతారన్నారు. కావలి నియోజక వర్గంలో రౌడీయిజం చేస్తే ఊరుకోమని, రౌడీయిజం చేసిన వారిపై కఠిన చర్యలు పోలీస్ శాఖ వారు తీసుకుంటారన్నారు. అలాగే పార్వతికి తమ వంతు ఆర్థికసాయం అందిస్తానని మీడియా ముఖంగా తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-అల్లూరు

మండల కేంద్రంలోని సింగపేట దళితవాడకు చెందిన జడ లలిత (30) సోమవారం అర్ధరాత్రి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీనివాసులు రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు షావోమి సెల్‌ఫోన్ కంపెనీలో పనిచేస్తూ ఉండేదని తెలియజేశారు. ఆమెకు 3 పిల్లలు ఉన్నారని తన భర్తతో దాదాపు 1.5 సంవత్సరం నుండి విడిగా ఉంటున్నట్టు సమాచారం. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సమిష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి

- సమీక్షా సమావేశంలో సిఎండి సంతోష్ రావు

ప్రజాశక్తి-కావలి

విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి కట్టుగా పనిచేస్తేనే ఎపిఎస్‌పిడిసిఎల్ (సంస్థ) అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎపిఎస్‌పిడిసిఎల్ తిరుపతి చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్‌రావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అయన డివిజన్ స్థాయి అధికారులతో పని విధానంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిస్కామ్ పరిధిలో డివిజన్ లెవెల్‌లో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏ అధికారి అయినా.. సిబ్బంది అయినా.. రైతులతో దురుసుగా ప్రవర్తించారని తన నోటీస్‌కు వస్తే వారిపై తీవ్ర చర్యలు తీసుకుంటానని తెలిపారు. విధులు నిర్వహణలో అలసత్వం చూపే అధికారులు, సిబ్బందిపై చర్యలకు వెనకాడబోనని స్పష్టం చేశారు. వినియోగదారులు విద్యుత్ అంతరాయం సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 1800 425 155333 నెంబర్‌కు కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు కె.గురవయ్య, కె.ఆర్.ఎస్.ధర్మజ్ఞాని, నెల్లూరు సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ విజయకుమార్ రెడ్డి, శ్రీధర్, బెనర్జీ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, మురళీ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అకౌంట్స్ విభాగపు అధికారులు పాల్గొన్నారు.

కౌలు కార్డులు తప్పనిసరి

ప్రజాశక్తి బిట్రగుంట : కౌలు రైతు పండించిన పంటకు ప్రభుత్వం నుంచి మద్దతు ధర పొందేందుకు కౌలు రైతు కార్డు అవసరమని డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. కౌలు రైతులు ప్రభుత్వం నుండి పొందాల్సిన లబ్ధిపై అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ విజయ కుమారి, గ్రామ రెవెన్యూ అధికారులు కిరణ్, హరిబాబు, ఆర్ఐ, విఆర్ఒలు, ఎఇఒ, వ్యవసాయ విస్తరణ అధికారి వి.అశోక్ పాల్గొన్నారు.

విట్స్‌లో రహదారి భద్రతపై సదస్సు

ప్రజాశక్తి - కావలి : స్థానిక విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ మధుకర్ ఆధ్వర్యంలో కళాశాల ప్రొఫెసర్ ఆర్.ఎస్.ప్రతాప్‌సింగ్ పర్యవేక్షణలో "రహదారి భద్రత-అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కావలి మోటారు వెహికల్ ఆఫీసర్ ఆర్.సుందరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు రహదారి భద్రతకు సంబంధించిన రూల్స్ అన్నింటిపైన అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ రకమైన పొరపాట్లకు తావివ్వకూడదన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భాగవతుల దత్తాత్రేయశర్మ మాట్లాడుతూ రహదారి భద్రతా సూక్తులను తప్పక పాటించాలని తెలిపారు. సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.సునీల్‌కుమార్, కె.ప్రసన్నకుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు చెన్నంపల్లిలో ఆదర్శ సేవాసంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న సాయంత్రం పాఠశాల విద్యార్థులకు ఆత్మకూరు ఇఎంసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులకు పాఠశాల బ్యాగులతో పాటు, న్యూట్రీషియన్ ఫుడ్, కూడా అందించారు. ఆ విద్యార్థులు విద్యాసామాగ్రిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఇఎంసి ఫౌండేషన్ అధ్యక్షులు పి.ఎడ్వర్డ్ సూచించారు. ఆదర్శ సేవాసంస్థ అధ్యక్షుడు బక్క ఆదయ ఫౌండేషన్ అధ్యక్షుడిని అభినందించారు. కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ యోగా సందర్భంగా ర్యాలీ

ప్రజాశక్తి-అల్లూరు : అంతర్జాతీయ యోగా సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ కాటంరెడ్డి లలితమ్మ స్మారక ఆయుర్వేద హాస్పిటల్ వద్దనుండి మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆయుర్వేద వైద్యులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ యోగా ద్వారా ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో సుజాత, రిటైర్డ్ ప్రిన్సిపల్ కొప్పు శ్రీనివాసులు తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-సీతారామపురం : ఇటీవల ఆటో ప్రమాదంలో మృతి చెందిన గుండుపల్లి పంచాయతీ హరిజనవాడకు చెందిన మామిడి సూర్య అనే వ్యక్తి కుటుంబానికి మంగళవారం ఆర్థికసాయం అందజేశారు. కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ వెంటనే స్పందించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల నగదు సహాయం అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు సుమన్, తిరుపతయ్య, బుజ్జి, కన్నా, కరుణ పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి


మాట్లాడుతున్న సిపిఎం నాయకులు పి. పెంచలయ్య

ప్రజాశక్తి-కావలి

పెరిగిన కరెంటు ఛార్జీలను తగ్గించాలని వామపక్ష నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కావలి సిపిఎం కార్యాలయంలో పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు కె.లక్ష్మీరెడ్డి, సిపిఐఎంఎల్ (న్యూడెమోక్రసీ) నాయకులు కె.భాస్కర్, సిపిఐ నాయకులు కె.నరసింహారావు, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి.మహేష్, సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వామపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని తెలియజేశారు. అందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన కరెంటు ఛార్జీల పెంపు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడమే నిదర్శనయమన్నారు. కరెంటు ఛార్జీలు, ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీలు, అనేక రకాలుగా యూజర్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం మోపుతోందన్నారు. ఇప్పటికే అనేక రకాల నిత్యవసర వస్తువులు కరెంటు ఛార్జీలు పెరిగి ఉన్నాయని ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల గోడు పట్టించుకోవట్లేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు స్మార్ట్ మీటర్ల విధానం తీసుకుని వచ్చి, ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు గుంజి, ఖజానా నింపు కోవాలని చూస్తుందని విమర్శించారు. ఇది అదానికి ఆదాయం చేకూర్చటమే నని, పెంచిన కరెంటు సర్దుబాటు ఛార్జీలను వెంటనే రద్దు చేయాలని, అలాగే స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై తగ్గించేంతవరకు దశలవారీ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు భారీగా పెరగడంతో సామాన్యులకు పెనుభారంగా మారిందని పెంచిన విద్యుత్ ఛార్జీలు



వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. విద్యుత్ విధానాలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఆత్మకూరు సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరులోని విద్యుత్ కార్యాలయంలో డివిజనల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఇబ్బడి ముబ్బడిగా పేరుగుతున్న విద్యుత్ ఛార్జీల వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఛార్జీలు పెంచబోమని హామీనిచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇష్టానుసారంగా విద్యుత్ ఛార్జీలను పెంచుతున్నారని తెలిపారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, సిపిఎం జిల్లా నాయకులు లక్ష్మీపతి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు కృష్ణమోహన్, ఎల్.కె.ప్రసాద్, పార్టీ కమిటీ సభ్యులు ఆళ్ల హజరత్తయ్య, రమణయ్య, మహిళా సంఘం నాయకురాలు పద్మమ్మ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై రెవెన్యూ అధికారులు ప్రతి సమస్యను నమోదు చేసి ప్రత్యేక కార్యాచరణ ద్వారా పరిష్కరించేలా అందరం కృషి చేద్దామని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ ఎస్.కరుణకుమారి, నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని రెవెన్యూ అధికారులను ప్రతి ఇంటికి వెళ్లి జాబితాలను సిద్ధం చేసి అందించాలని సూచించారు. ముందుగా ఒక


అధికారులతో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

గ్రామానికి సంబంధించి జాబితాను సిద్ధం చేసి అధికారులు ఎంఎల్‌ఎకు చూపడంతో మండలం వారిగా సమస్యలను ఇదే ప్రకారం నమోదు చేయాలన్నారు. తయారైన జాబితాలతో ప్రతి సమస్యను పరిష్కరించేలా షెడ్యూల్ తయారు చేసుకుని ప్రతి గ్రామంలో రెవెన్యూ సమస్యలను పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ కరుణకుమారి, తహశీల్దార్లు పాల్గొన్నారు.

ఎస్‌బిఐ ఉద్యోగుల రక్తదానం

ప్రజాశక్తి-కావలి : కావలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన శిబిరంకు కొనసాగింపుగా జరిగిన ఈ కార్యక్రమంలో 40మంది రక్తదానం చేశారు. విట్స్ కళాశాల విద్యార్థులు, కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, కరిష్మా ఫ్యాషన్స్ సిబ్బంది, ముంగమూరు యువకులు ఈ కార్యక్రమంలో రక్తదానం చేశారు. పట్టణంలోని 3 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు సంయుక్తంగా ఆదివారం, మంగళవారంలలో నిర్వహించిన శిబిరాలలో మొత్తం 161 మంది రక్తదానం చేయడం తమ బ్యాంక్‌కు ఖాతాదారులకు ఉన్న ఆత్మీయబంధానికి నిదర్శనమని స్టాఫ్ యూనియన్ రీజినల్ సెక్రటరీ సనత్‌కుమార్ పేర్కొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ గిరిధర్, మెయిన్ బ్రాంచ్ సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డి, టౌన్ బ్రాంచ్ సెక్రటరీ సుమన, ట్రంక్ రోడ్ బ్రాంచ్ సెక్రటరీ భువనేశ్వరి, నాయకులు జ్యోస్న, కళ్యాణి, ప్రసన్న, టి.శ్రీనివాస్, రెడ్ క్రాస్ ప్రతినిధులు హరినారప రెడ్డి, ప్రణీత్, భార్గవ్, శ్రీనివాస్, కీర్తి తదితరులున్నారు.

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి

- అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఇఒ జి జె రావు

ప్రజాశక్తి-ముత్తుకూరు

అవసరమైన వారికి రక్తదానం చేసేందుకు ముందుకొచ్చి ప్రాణదాతలు కావాలని అదాని కృష్ణపట్నం పోర్టు సిఇఒ జి జె రావు పిలుపు నిచ్చారు. మంగళవారం ఉదయం అదాని కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదాన శిబిరాన్ని సిఒఒ సంజయ్ కోత, అడ్మిన్‌హెడ్ గణేష్ శర్మతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జి జె రావు మాట్లాడుతూ ఉద్యోగులు కార్మికులు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలుగా నిలవాలని పేర్కొన్నారు. రక్తదానం చాలా విలువైందని తెలియజేశారు. అదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగానే ప్రతి సంవత్సరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది రక్తం దొరకక ఇబ్బందులు పడుతున్న వారికి రక్తదానం చేయడం వల్ల ప్రాణదాతలుగా మిగులుతామన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతల భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ మెగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేసి రక్తదానం చేయడం


రక్తదానం చేస్తున్న కృష్ణపోర్టు సిబ్బంది

ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేసి మరోక ప్రాణదానం చేయాలని పోర్టు ఉద్యోగులు, కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిని రక్తదానం శిబిరంలో 154 మంది రక్తదానం చేశారు. వారిని సిఇఒ అభినందించి, సర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో సిఒఒ సంజయ్ కొత్, గణేష్ శర్మ, కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్, మనీష్ దావే, వేణుగోపాల్ రెడ్డి, విజయ్ మజ్జి, సిహెచ్ శ్రీనివాస్, గంగా సతీష్, గుడివాడ శ్రీకాంత్, సెక్యూరిటీ డిజిఎం మనోహర్, జయలాల్, బాబు,రాజేష్ రంజన్, రామకృష్ణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు మధుసూదన్, భాస్కర్, మస్తానయ్య, సాయిరాం, పోర్టులోని వివిధ విభాగాల హెచ్‌ఒడిలు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలోని హామీలు అమలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజలు సైతం మరచిపోయే విధంగా పాలన సాగించారని, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాను ఇచ్చిన హామీలన్నీ మేనిఫెస్టోలో పెట్టి అన్ని అమలు చేసి, రానున్న ఎన్నికల్లో మెనిఫెస్టోను చూసి ప్రజలు ఓటేసే స్థాయికి తెచ్చారని ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం కరటంపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చేసిన ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రజలకు ప్రభుత్వం అందచేసిన సంక్షేమ లబ్ధి పథకాలను తెలిపి ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. కరటంపాడు మాజీ ఎంపిటిసి గార్లపాటి వేణుగోపాల్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మేకపాటినిగార్లపాటి వేణుగోపాల్ నాయుడు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కరటంపాడు వైసిపి నాయకులు వల్లభనేని రాజేంద్ర, రూరల్ మండల కన్వీనర్ జితేంద్ర నాగ్ రెడ్డి, సాన వేణుగోపాల్ రెడ్డి, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, తహశీల్దార్ లక్ష్మీ నరసింహ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-వరికుంటపాడు



మండలంలో 24వ తేదీ నుండి జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కందుకూరు డిఎల్‌ఒ పద్మజ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సచివాలయ సిబ్బంది వలంటీర్లకు, జగనన్న సురక్షపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి గౌతమ వెంకట లక్ష్మమ్మ, ఎంపిడిఒ విజయభాస్కరరావు, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : జగనన్న సురక్ష అవగాహన కార్యక్రమాన్ని బోగోలు ఎంపిడిఒ వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో బోగోలు సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డ్వామా పిడి వెంకట్రావు, డివిజనల్ అభివృద్ధి అధికారి కనకదుర్గ భవాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్వామా పిడి వెంకట్రావు, డివిజనల్ అభివృద్ధి అధికారి కనకదుర్గ భవాని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, బాషా, రెవెన్యూ అధికారులు కిరణ్ కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అన్నిశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-ఉదయగిరి



పాఠశాలలు, కళాశాలలు ప్రారంభం వారం రోజులు గడిచినా ఇంతవరకు విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని ఎస్‌ఎఫ్ఐ మండల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఎస్‌ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు కె.వి.కృష్ణ, బి.వి.మధు మాట్లాడుతూ ఉదయగిరి పరిసర ప్రాంతాలలో కళాశాలలు, పాఠశాలలో పున:ప్రారంభమై ఇప్పటికి వారం రోజులు గడిచినప్పటికీ బస్సు సౌకర్యం కల్పించలేదని విద్యార్థులు ఆటోల్లో ఇబ్బందికరంగా కాలేజీలకు స్కూళ్లకు ఆలస్యంగా చేరుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆర్‌టిసి డిపో మేనేజర్ స్పందించి వీలైనంత త్వరగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే మరమ్మతులు జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు క్లాసులు జరిగే సమయంలో ఇబ్బంది కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.